కలెక్టర్‌ను అభినందించిన పల్లా

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: నూతన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరింద్ర ప్రసాద్‌ను గురువారం ఉదయం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబరులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్చం, దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు వున్నారు.

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా పూర్ణ మార్కెట్ అల్లూరి విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఠా కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మన్మధరావు పాల్గొని అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన మహోన్నతమైన విప్లవ శక్తి అన్నారు. 27 సంవత్సరాలకే దేశానికి స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ జ్యోతి అల్లూరి అన్నారు. లక్ష మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను నేడు కాపాడుకోవాల్సిన బాధ్యత రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు పైన ఉందని తెలియజేశారు. అల్లూరి స్ఫూర్తితో కార్మిక వర్గం నేడు తన హక్కులకై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఠా కార్మిక మేస్త్రిలు ఏ.పైడిరాజు, బి.సాంబయ్య, బంగారు నాయుడు, ఎం.వెంకటరమణ, ఎం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం తగరపువలస జీఆర్ భవన్లో సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో గురువారం జరిగింది. అల్లూరి చిత్రపటానికి సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు అల్లు బాబురావు మాట్లాడుతూ పాంద్రంగిలో జన్మించిన అల్లూరి పోరాట చరిత్రను వివరించారు. సభకు ఏఐటీయూసీ నాయకులు కొండపు ఈశ్వరరావు అధ్యక్షత వహిస్తూ అల్లూరి సీతా రామరాజు పోరాటాన్ని ప్రశంసించారు. సీపీఐ నాయకులు కానూరి రాంబాబు మాట్లాడుతూ తగరపువలసకు సమీపంలోనే ఉన్న పాంద్రంగి గ్రామంలోని అల్లూరి సీతారామరాజు జన్మించి, స్వాతంత్ర పోరాటంలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర అప్పల రాజు, నూలు ఆది నారాయణ, రాం పైడి, చిల్ల నరసింహులు, మావూరి వీర్రాజు, సన్యాసమ్మ, చిల్ల అప్పలసూరి, అప్పల నరసయ్య, సన్నిబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేపడుతున్నామని సీపీఐ గాజువాక నియోజక వర్గ సమితి పేర్కొంది. అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు గురువారం పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్‌లో జరిగాయి. పెద గంట్యాడ సీపీఐ కార్యదర్శి ఎల్లెటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొని అల్లూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ మన్యం ప్రజల హక్కుల కోసం అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం మరువ రానిదని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జి.ఆనంద్, పి.దుర్గారావు, ఏ. ఐ.వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అచ్యుత రావు, వై.దేముళ్ళు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కె.వన జాక్షి పాల్గొన్నారు.

మల్కాపురం: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా 63వ వార్డు పరిధిలో గల అల్లూరి సీతారామరాజు కాలనీలో ఉన్న అల్లూరి విగ్రహానికి పశ్చిమ నియోజకవర్గం సిపిఐ పార్టీ కార్యదర్శి కాంద్రేగుల సత్యాంజనేయ గురువారం అల్లూరి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అల్లూరి ఆశయాలు మరువలేనివి అని అల్లూరి ఆశయ సాధనకు మనందరినీ కృషి చేయాలని యువతరానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పశ్చిమ నియోజకవర్గం సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు, వై.కనకరాజు, కామేశ్వరరావు, డి.గోపి తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సిటీ: అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగింది. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ తదితరులు అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూ దేశ సంపదని దోచుకుంటున్న రవి అస్తమించిని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించారన్నారు. అల్లూరి సీతారామరాజు ఒక వర్గానికి ఒక ప్రాంతానికి కాకుండా భారత దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు కోటా సత్తిబాబు, పడాల గోవింద్, మధు రెడ్డి, కృష్ణారావు, గోపాల్, ప్రతాప్, శంకర్, అశోక్ రమణ తదితరులు పాల్గొన్నారు.

కొమ్మాది: మధురవాడ చంద్రంపాలెం బాపూజీ కళా మందిరం వద్ద ఉన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి విగ్రహానికి చంద్రంపాలెం గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, వీస రామారావు, జగుపిల్లి నాని, బోగవిల్లి నాని, స్థానిక నాయకులు పిళ్లా కృష్ణమూర్తి పాత్రుడు, పిళ్లా సూరిబాబు, పి.వి.జి.అప్పారావు, పిళ్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, గూడేల కామేశ్వరరావు, పిళ్లా అప్పన్న, నాగోతి తాతారావు, యస్.సతీష్, స్వాతి శ్రీను, బంక వాసు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని బీచ్ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరింద్ర ప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలం: రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సింహాద్రి అప్పన్న దేవస్థానం కార్యనిర్వాహక కార్యాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డిసి రాధ, సహాయ కార్యనిర్వహణాధికారి ఆనంద్ కుమార్ అల్లూరి చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారం భించారు. వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ తాను మరణిస్తూ వందేమాతరం నినాదంతో గిరిపుత్రులతో పాటు ప్రజల గుండెల్లో ధైర్యాన్ని నింపారని అన్నారు. ప్రతీ ఒక్కరిలో ధైర్యం కావాలి అంటే అవినీతికి తావివ్వ కుండా బాధ్యతగా, నీతిగా నిజాయితీగా ఉంటే ఎవ్వరికీ తల వంచనవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రమణ మూర్తి, ఈఈ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించింది. గురువారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీతేజ్ ఇమ్మడి, డైరెక్టర్ ఫైనాన్స్ డి.చంద్రం, సంస్థ ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యోద్యమంలో అల్లూరి ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి, వారిలో జాతీయతా భావాన్నీ, దేశభక్తినీ పురిగొల్పాయన్నారు. కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు వి.విజయలలిత, బి.రామచంద్రప్రసాద్, ఎం.రామకృష్ణ, డి.సుమన్ కళ్యాణి, అచ్చి రవికుమార్, జె.శ్రీనివా సరావు, ఎస్.మసిలమణి, ఎస్.హరిబాబు, ఎన్.వి.రమణమూర్తి, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పద్మనాభం: అల్లూరి సీతారామరాజు జన్మస్థలమైన పద్మనాభం మండలం పాంద్రంగి పంచాయతీలో అల్లూరి 127వ జన్మదిన వేడుకలు ఘనంగా ఏపీ టూరిజం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ, ఆర్డీవో భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రతి వ్యక్తి విద్యార్థి దశ నుంచే అల్లూరి సీతారామరాజుని ఆదర్శంగా తీసుకొని దేశ భక్తిని చాటుతూ దేశానికే కాకుండా గ్రామానికి తమ కుటుంబానికి కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల పంచాయతీల క్రీడాకారులతో ఆటల పోటీలు ఏర్పాటు చేసి గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఓఎస్‌జి ఫౌండేషన్ వారు ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జి పంచకర్ల సందీప్, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రామనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌డిపి అప్పల నరసింహరాజు, మూడు మండలాల నుంచి వచ్చిన అధికారులు పాల్గొన్నారు. మండల పరిషత్తు కార్యాలయం సమావేశం మందిరంలో స్థానిక ఎంపీపీ కంటుపోతు రాంబాబు ఆధ్వర్యంలో మండల అధికారులు ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు.

పెందుర్తి: పార్లమెంటు ఆవరణలో అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని విశాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటూరు వెంకట నరసింహారావు కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అల్లూరి 127వ జయంతి సందర్భంగా సీతమ్మధారలోని అల్లూరి సీతరామరాజు విగ్రహనికి అయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా అల్లూరి చేసిన కృషికి గుర్తింపుగా కేంద్రం పార్లమెంట్‌లో అల్లూరి విగ్రహన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నా ఇప్పటికి ఏర్పాటు చేయకపోవడం విచారకరం అన్నారు. అయన ఆశయ సాధనలో పయనించడమే నిజమైన దేశభక్తి అని చెప్పారు. కార్యక్రమంలో కొండబాబు, కండిపల్లి సతీష్, మద్దాల వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురం: మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన్యం ప్రజలు ఆరాధ్య దైవం సీతారామరాజు బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగ డలాడించిన అల్లూరి సీతారామరాజు మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మణికంత, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

విశాలాంధ్ర - విశాఖ: నీట్, యూజీసీ నెట్ పరీక్షా పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, అసమర్థ ఎన్.టి.ఏ. ను రద్దు చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నిర్వహించిన దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. విశాఖ జైలు రోడ్డులోని ప్రభుత్వం మహిళా జూనియర్ కళాశాల విద్యార్థులతో కళాశాల నుండి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ పాలనలో గత పదేళ్ళలో 60కి పైగా ప్రశ్నపత్రాలు లీకయ్యాయని, దీని వల్ల కావడం విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వ తీరు మార్చుకొని విద్యార్థుల పక్షాన ఉండాలని, తక్షణమే గతంలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేసి నూతనంగా నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలో నిర్వహించి 24 లక్షల నీట్ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. అసమర్థ ఎన్టీఏను తక్షణమే రద్దు చేయాలని, పరీక్ష పత్రాలు లీకేజీకి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వాటికి బాధ్యతవహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని అన్నారు. వివిధ యూనివర్సిటీలలో నీట్ విద్యార్థులకు అండగా నిలబడుతున్న విద్యార్థి నాయకులపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నీటి పరీక్షలను కేంద్ర జాబితా నుండి తప్పించాలంటూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాయుడు, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి విశ్వనాథ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీను, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ, ఎస్ఎఫ్ఐ నాయకురాలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ఏఐఎస్ఎఫ్, ఎస్.ఎఫ్.ఐ, పిడిఎస్‌యూ విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపుతో విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ఎన్.ఎ.టీ, నీట్ పరీక్షల లీకేజిపై సమగ్ర విచారణ జరపాలని, పరీక్షల లీకేజి వల్ల నష్ట పోయిన విద్యార్థులకు తక్షణమే న్యాయం జరగాలని డిమాండ్‌తో బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా గాజువాకలో విద్యా సంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఏ.ఐ.వై.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.అచ్యుత రావు మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.సాయి, చందు, సుదీర్, భీమ రాజు పాల్గొన్నారు.

ఎపిటోరియా ఫార్మా సిబ్బందికి గీతం స్నాతకోత్సవం

విశాలాంధ్ర - మధురవాడ: ప్రముఖ ఔషధ పరిశ్రమ అరబిందోఫార్మా లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఎపిటోరియా ఫార్మాలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక మేనేజ్‌మెంట్ డవలప్‌మెంట్ కార్యక్రమం (ఎమ్‌డిపి) గురువారం ముగిసింది. ఆరోఅస్త్ర పేరిట నిర్వహిస్తున్న ఈ ఎమ్‌డిపి శిక్షణలో భాగంగా ఎపిటోరియా ఫార్మా మధ్యస్థాయి మేనేజర్‌లకు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జి.ఎస్.బి) ప్రొఫెసర్‌లు వివిధ అంశాలలో శిక్షణ ఇచ్చారు. సహ ఉద్యోగస్తులతో కలిసి బృందంగా పనిచేయడం, సంస్థ ప్రగతిలో వ్యక్తిగత నైపుణ్యాలను ఉపయోగించడం, కాలానుగుణ మార్పులను అర్థం చేసుకుని సవాళ్ళను అధిగమించడం వంటివి ఈ శిక్షణలో భాగంగా బోధించారు. శిక్షణ పూర్తి చేసుకున్న 30 మధ్య స్థాయి అధికారులు స్నాతకోత్సవం తరహాలో ప్రత్యేక దుస్తులు ధరించి సహోద్యోగుల హర్షాతిరేఖాల మధ్య తమ సర్టిఫికేట్‌లను అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజా పి.పప్పు మాట్లాడుతూ కొత్త అంశాలను నేర్చుకోవడానికి వయస్సు అవరోధం కాదని అలాగే పరిశ్రమలలోని నిపుణులకు సమకాలీన అంశాలపై శిక్షణ ఇవ్వడం సంస్థల ప్రగతికి ఉపయోగపడగలదన్నారు. కార్యక్రమంలో ఎపిటోరియా ఫార్మా ఆపరేషన్స్ విభాగం అధిపతి రవినాధశెట్టి, గీతం కన్సల్టెన్సీ,కొలాబరేషన్స్ డిప్యూటీ డైరక్టర్ సోంభట్ శాస్త్రి, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ డాక్టర్ జి.శ్రీలలిత, ఎపిటోరియా ఫార్మా విశాఖ క్లస్టర్ అధిపతులు మదన్, రంగారావు, లెర్నింగ్ అండ్ డవలప్‌మెంట్ జనరల్ మేనేజర్ సి.సుహస్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

యూపీఎస్సీ పరీక్షలకు తగిన ఏర్పాట్లు చేయండి

జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: యూపీఎస్సీ ఈ నెల 7న నిర్వహించబోతున్న ఈపిఎఫ్ఓ, ఈఎస్ఐసి పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లుచేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. యూపీఎస్సీ నియమించిన పరిశీలకులు పరీక్షా కేంద్రాలను శుక్రవారం సందర్శించి, పరిశీలి స్తారన్నారు. ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు, సూపర్ వైజర్లు పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో యూపీఎస్సీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులు,సూపర్ వైజర్లతో డిఆర్ఓ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంప్లాయి ప్రొవిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పర్సనల్ అసిస్టెంట్స్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ నర్సింగ్ ఆఫీసర్స్ పోస్టులకు సంబంధించిన పరీక్షలు ఈ నెల 7వ తేదీన జరుగనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పరీక్షల విభాగం సూపరింటెండెంట్ రవికుమార్, విద్యుత్, ఆర్టీసీ, జీవీఎంసీ, పోలీస్, రెవిన్యూ, పోస్టల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లకు పూర్వ వైభవం: మొల్లి హేమలత

విశాలాంధ్ర - మధురవాడ: పేదల పక్షపాతి అయిన చంద్రన్న సారధ్యంలో నిరుపేదలకు అండగా ఉంటూ పేదోడికి పట్టెడన్నం పూటకు రూ.5 కే అందిస్తూ మూడు పూటలా కడుపు నిండా ఆహారాన్ని అందించే అన్నా క్యాంటీన్లు బడుగు బలహీన వర్గాల పాలిట వరం అని 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత అన్నారు. ఆమె ఆధ్వర్యంలో 5వ వార్డ్ మధురవాడ, మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీలో గల అన్న క్యాంటీన్ భవన ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మొల్లిహేమలత, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధానకార్యదర్శి మొల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో పూటకు రూ.5 చొప్పున నాణ్యమైన ఆహారం మూడు పూటలా అందించడం నిరుపేదలకు ఒక వరమని, అనాధలుగా రోడ్లు పక్కన నివసించేవారు, నిరుపేదలు ఈ అన్న క్యాంటీన్లో మూడుపూటలా కడుపునిండా అన్నం తిని తన జీవన గమనాన్ని ఆరోగ్యకరంగా ముందుకు సాగించడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ(జపాన్), జనసేన అధ్యక్షులు దేవర శివ, మాజీ కార్పొరేటర్ మన్యాల సోంబాబు, పార్లమెంటరీ ఉపాధ్యక్షులు బోయి వెంకట రమణ, బోయి రమాదేవి, నమ్మి శ్రీను, వార్డ్ ప్రధాన కార్యదర్శి ఈగల రవి కుమార్, వియ్యపు నాయుడు, చక్రపాణి, మాచర్ల నాగేశ్వరరావు, కాంబవు కామరాజు, యువత అధ్యక్షులు కొండపు రాజు, రామునాయుడు, ఆనంద రావు, రమణమ్మ, ఈగల అప్పల నాయుడు, రాము నాయుడు, గంటా రమేష్, చంటి, కృష్ణవేణి, నూకరాజు, మదీనా, సత్యనారాయణ పాల్గొన్నారు.

వీపీసీహెచ్ కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: విశాఖ స్టీల్ జనరల్ హాస్పటల్లో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న 86 మంది కార్మికులకు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ జీతాలు వి.వి.ఎస్ ఎంటర్ప్రైజస్ కాంట్రాక్టర్ జీతాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని, తక్షణమే స్టీల్ యాజమాన్యం స్పందించి జీతాలు చెల్లించాలని వీపీసీహెచ్ కాంట్రాక్ట్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ వి.వి.రమణ మాట్లాడుతూ జనరల్ హస్పటల్ ఉన్న గౌరవానికి భంగం కల్గకుండా జీతాలు చెల్లించిన, చెల్లించకపోయిన రోగులకు అసౌకర్యం కల్గకుండా పనిచేసిన కాంట్రాక్ట్ కార్మికులకు 3 నెలలు జీతాలు కాంట్రాక్టర్ స్టీల్ యాజమాన్యం చెల్లించకపోవడం దుర్మార్గం అన్నారు. తక్షణమే ఉన్నత యాజమాన్యం కలుగజేసుకొని సమయానికి జీతాలు చెల్లించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ జాయింట్ సెక్రటరి బొట్ట గంగరాజు, సోమేష్, మల్లు సన్యాసిరావు, జి.రవణమ్మ, వి.దేవిక, టి.వెంకటలక్ష్మి, బి.నాగేశ్వర్‌రావు, ఎం.నర్సింగ్‌రావు, జి.తాతలు, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ముత్యమాంబ అమ్మవారిని దర్శించుకున్న పల్లా

విశాలాంధ్ర - గాజువాక : స్థానిక వెదుళ్ల నరవలో కొలువు దీరిన శ్రీ ముత్యమాంబ అమ్మవారిని ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌రావు గురువారం దర్శించుకున్నారు. అమ్మవారి పండగ నేపథ్యంలో పల్లా ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొల్లి ముత్యాల నాయుడు, ప్రసాదుల శ్రీనివాస్, రాగాన పైడిరాజు, ముమ్మిడి వరపు రాము, ఒమ్మి రాము, వురుకుటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

వంగవీటి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి

విశాలాంధ్ర-గోపాలపట్నం: గ్రేటర్ విశాఖ 98వ వార్డులో దివంగత నేత వంగవీటి మోహన కృష్ణ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జనసేన నాయకులు పంచకర్ల సందీప్, కాంగ్రెస్ నాయకులు పాశర్ల ప్రసాద్ తదితరులు రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిదప ఆయన్ని ఉద్దేశించి పలువురు ప్రసంగిస్తూ బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి వంగవీటి మోహన రంగా అన్నారు. ఆశయ సాధన కోసం అందరూ కలిసి పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జనసేన వార్డ్ అధ్యక్షులు మజ్జి సూరిబాబు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పరిమి భువనేశ్వరి

విశాలాంధ్ర - తగరపువలస: వికలాంగుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బుధవారం సదరం స్లాట్ బుకింగ్‌లను ఓపెన్ చేసింది. తగరపువలస ఒకటవ వార్డు పరిధిలో ఉన్న సచివాలయానికి వెళ్ళలేని స్థితిలో ఉన్న వికలాంగులను జనసేన జీవీఎంసీ 1వ వార్డు అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి మానవతా దృక్పథంతో దగ్గరుండి వికలాంగులందరినీ సచివాలయానికి తీసుకుని వెళ్లారు. వారికి అవసరమగు పత్రాలను అధికారులకు అందించి వారి పేర్లను ఆన్లైన్లో నమోదు చేయించారు. పదవి అంటే అధికారం కాదు సేవ అని మరొకసారి నిరూపించారు.

జిఓ 117 రద్దు చేయాలి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర - ఆనందపురం: ప్రభుత్వ పాఠశాలల మనుగడకు గొడ్డలిపెట్టులా ఉన్న జిఓ 117ను రద్దు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు గంగాధరుడు ప్రభుత్వాన్ని కోరారు. మండల ఏపీటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో గుమ్మడివారిపాలెం ఎంపీపీ పాఠశాలలో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానంలో భాగంగా గత ప్రభుత్వం అమలు చేసిన జిఓ 117 వల్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు శాతం తగ్గిపోయిందని, ఇదే కొనసాగితే కొన్ని సంవత్సరాలలో ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగై పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వ విద్య దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేసి ప్రభుత్వ పాఠశాలను కాపాడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో తెలుగు ఇంగ్లీష్ మాధ్యమాలను కొనసాగించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పూర్వకార్యదర్శి వెంకటపతిరాజు, రాష్ట్ర కార్యదర్శి కోటన శ్రీను, జిల్లా అధ్యాపకులు కరుణాకర్‌రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, మన్యం జిల్లా కార్యదర్శి జి.మురళీకృష్ణ, మండల కార్యదర్శి పి.రమేష్, గౌరవ అధ్యక్షులు బాబు రావు, ఈశ్వర్రావు, నారాయణరావు, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విశాఖపట్నం
పేజీ : 2
శుక్రవారం 5, జూలై, 2024

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అల్లూరి పేరు

విశాలాంధ్ర - గాజువాక : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి స్వతంత్ర సమరయోధులు కీర్తిశేషులు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు

టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా

పేరున నామకరణ చేస్తామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట చరిత్ర ఈ దేశ చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖితమైన విషయం అని అన్నారు. మహానుభావులు ఇచ్చిన స్ఫూర్తిని సందేశాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ప్రసాదల శ్రీనివాస్, జిల్లా టిడిపి నాయకులు కల్లేపల్లి శ్రీనివాస్ వర్మ, బెల్లంకొండ రాజన రాజు, దాట్ల శ్రీనివాసరాజు, టాక్స్ శ్రీనివాస్ వర్మ, రౌత్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్‌కు ఆధునిక రెటీనా పరికరాలు బహూకరణ

విశాలాంధ్ర - పెందుర్తి: ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ ఎల్ఐసీ, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చొరవ కింద వేపగుంటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ఆధునిక రెటీనా పరికరాలను అందించింది. ఆ సంస్థ సౌత్ సెంట్రల్ జోన్, హైదరాబాద్ జోనల్ మేనేజర్ ఎలికే శ్యాంసుందర్ గురువారం ఆసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో వాటిని ప్రారంభించారు. ఎల్ఐసీ జోనల్ మేనేజర్ పునీత్ కుమార్, శంకర్ పౌండేషన్ ట్రస్టీ ఆత్మకూరు కృష్ణ కుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, డిజిఎం రమేష్ కుమార్, పిఆర్ డిజిఎం కే.బంగార్రాజు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా శ్యాంసుందర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య రెటీనా సేవలను విస్తరించేందుకు దాదాపు 45 లక్షల వ్యయంతో ఓక్యులర్ కోహెరెన్స్ టోమోగ్రఫీ, ఫండస్ కెమెరా అనే కొత్త పరికరాలను స్పాన్సర్ చేసినట్లు వెల్లడించారు. కొత్త పరికరాలు ఖచ్చితమైన రోగ నిర్ధారణ, నిర్వహణతో రెటీనాలో ఏదైనా అసాధారణ సమస్యను గుర్తించడానికి వైద్యులకు చాలా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. శంకర్ ఫౌండేషన్ ఈ ప్రాంత ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడుతూ, అంధత్వాన్ని నివారించడంలో కీలకపాత్ర పోషిస్తున్న శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రితో అనుబంధం పెంచుకోవడం పట్ల

హర్షం వ్యక్తం చేశారు. శంకర్ పౌండేషన్ ట్రస్టీ ఆత్మకూరు కృష్ణ కుమార్ అతిథులను ఆహ్వానిస్తూ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి చేస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ అధికారులు ఉతుప్ జోసెఫ్, రీజనల్ మేనేజర్, శారద ప్రతాప్ దాస్, సీనియర్ డివిషనల్ మేనేజర్, పి.రాజశేఖర్, మార్కెటింగ్ మేనేజర్, రవికిరణ్, మేనేజర్ వెంకట కుమార్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, శంకర్ ఫౌండేషన్ డాక్టర్లు పాల్గొన్నారు.

గిరి ప్రదక్షిణ భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేపట్టండి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఈనెల 20వ తేదీన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని విశాఖ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఇతర ఉన్నత అధికారులతో కలసి సింహాచలం దేవస్థానం తొలి పావంచ, అడవివరం, అప్పుఘర్, లుంబిని పార్కు, సీతమ్మధార, కైలాసపురం, మాధవధార మాధవ స్వామి దేవాలయం పరిసరాలు, గోపాలపట్నం మీదుగా సింహాచలం వరకు గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సింహాచలం గిరి ప్రదర్శన రూట్ మ్యాప్ ను సింహచలం దేవస్థానం కార్యనిర్వహక

విశాఖ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్

ఇంజనీర్లు శ్రీనివాసరావు, రాంబాబు కలెక్టర్ కు చూపించారు. అనంతరం గిరి ప్రదర్శనకు లక్షలాదిగా భక్తులు వస్తారని తొలి పావంచ వద్ద కొబ్బరికాయలు కొట్టే మార్గంలో అధిక సంఖ్యలో క్యూలైన్లు, కొబ్బరికాయలు కొట్టే ప్రదేశాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సింహాచలం దేవస్థానం అధికారులను ఆదేశించారు. రోడ్ల మరమ్మతులు, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్తు దీపాలు, మొబైల్ టాయిలెట్స్ అలాగే బీచ్ లో స్నానానికి దిగే భక్తుల కొరకు లుంబిని పార్క్ వద్ద జీవీఎంసీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కలెక్టర్ కు వివరించారు. అనంతరం సింహాచలం కొండపైకి వెళ్లే రెండు ఘాట్ రోడ్ల ప్రవేశ మార్గాలను, గిరి ప్రదర్శన రోడ్డు మార్గాన్ని పరిశీలించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యంగా గిరి ప్రదర్శన రోడ్లు, లుంబిని పార్కు బీచ్ లలో పారిశుద్ధ్య పనులు త్వరతగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, డిడిహెచ్ ఎమ్.దామోదర రావు, పర్యవేక్షక ఇంజనీర్లు కే.వి.ఎన్.రవి, వినయ్ కుమార్, రామమోహనరావు, వేణుగోపాల్ 2,3,8 జోన్ల కమిషనర్లు శైలజ వల్లి, విజయలక్ష్మి, హేమావతి, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి, ఆర్డిఓ లు భాస్కర్ రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

చాకోలెట్ డే సందర్భంగా అమేజాన్ ప్రైమ్ డేలో రాయితీలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జులైన ప్రపంచ చాకొలెట్ దినోత్సవం సంబరం చేయడానికి అమెజాన్ డాట్ ఇన్ రుచికరమైన చాకొలెట్స్ రకాలు ప్రీమియం బహుమతి సెట్స్ తో నిండిన ప్రత్యేకమైన ఆన్ లైన్ స్టోర్-ఫ్రంట్ ను రూపొందించింది. చాకోహాలిక్స్ కోసం ప్రేమతో రూపొందించబడిన ఈ ఆన్ లైన్ స్టోర్ కు మార్స్ మద్దతునిస్తోంది మరియు క్యాడ్బరీ సహ-మద్దతును అందిస్తోంది, మీ కోరికలను తీర్చుకోవడానికి మరియు అన్ని రకాల చాక్లెట్స్ ను ఆస్వాదించడానికి సరైనది. సుసంపన్నమైన, క్రీమీ చాకొలెట్స్ నుండి డార్క్ ఆనందకరమైన ట్రీట్స్ మరియు గిఫ్ట్ బాక్స్ ల వరకు, అమెజాన్ డాట్ ఇన్ ప్రతి రుచికి మరియు ప్రాధాన్యతకు అనుకూలమైన ఉత్తమమైనవి 60 శాతం తగ్గింపుతో మీ కోసం తీసుకువచ్చింది. కస్టమర్స్ విస్తృత శ్రేణి ప్రీమియం చాక్లెట్స్ లో అనగా చాకొలెట్ బార్స్ మరియు చాకొలెట్ నగ్గెట్స్ వంటి క్లాసిక్ ఫేవరెట్స్ నుండి ప్రాలైన్స్ మరియు ట్రఫల్స్ వంటి విదేశీ ట్రీట్స్ లో లీనమవవచ్చు. మీరు షుగర్-ఫ్రీ ఆప్షన్స్, వేగన్ మరియు విలాసవంతమైన ప్రీమియం చాకొలెట్స్ కోసం ఎదురుచూస్తున్నా, లేదా విలక్షణమైన ఫ్లేవర్స్ కోసం ఎదురుచూస్తున్నా, అమెజాన్ డాట్ ఇన్ మీ కోసం అన్నీ తెచ్చింది. మార్స్, క్యాడ్బరీ, ఫెరెరో, హర్షీస్, లిండ్ట్, ఫబెల్లే, డిచ్ ద గిల్ట్ వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ ను నేరుగా మీ ఇంట ముంగిట డెలివరీతో మీరు అభిమానించే ట్రీట్స్ ను అందించడానికి వాగ్దానం చేసింది. కస్టమర్స్ వివిధ రకాల చాక్లెట్స్ పై గొప్ప డీల్స్ మరియు ఆఫర్స్ ను కూడా ఆనందించవచ్చు. తమకు ఇష్టమైన ట్రీట్స్ ను ఇంట్లో నిల్వ చేసుకోవడానికి అవకాశం అందిస్తోందని నిషాంత్ రామన్, డైరెక్టర్, కోర్ కంజ్యూమబుల్స్, అమేజాన్ ఇండియా తెలిపారు.

వేంకటాద్రి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్ర తిరుపతిగా విలసిల్లుతున్న వెంకటాద్రి క్షేత్రంలో హుండీ లెక్కింపు కార్యక్రమం ఈఓ నీలిమ అధ్వర్యంలో నిర్వహించారు. 90 రోజులకు గాను 5 లక్షల 20 వేల 922 రూపాయల ఆదాయం వచ్చిందని పర్యవేక్షణ అధికారి ఎస్. శ్రీనివాసరావు తెలియపరిచారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహర్తి రామనుజాచార్యులు, సిబ్బంది పాల్గొన్నారు. భక్తులు, సిబ్బందికి మహర్తి వరలక్ష్మీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

3.9 రెట్లు పెరిగిన వైజాగ్‌లోని మహిళా ఇన్వెస్టర్లు

విశాలాంధ్ర- విశాఖ సిటీ: విశాఖపట్నంలోని మహిళా పెట్టుబడుదారులు గణనీయంగా వృతి చెందినట్లు యాక్సిస్ మ్యూచువల్ ఫండ్ తెలిపింది. భారత్‌లో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఫండ్ హౌస్‌లలో ఒకటైన యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ 1 కోటి మంది పైగా ఉన్న ప్రస్తుత యాక్సిస్ ఎంఎఫ్ కస్టమర్ల డేటాను విశ్లేషించి, జాతీయస్థాయిలో సర్వే నిర్వహించి, 'మహిళల పెట్టుబడుల ధోరణుల నివేదిక 2024'ను రూపొందించింది. దీని ప్రకారం గత అయిదేళ్లుగా (2019 మార్చి 31 నుంచి 2023 డిసెంబర్ 31వరకు) వైజాగ్‌లో మహిళా ఇన్వెస్టర్లు 4 రెట్లు పెరిగారు. అదే వ్యవధిలో వైజాగ్‌లో మహిళా ఇన్వెస్టర్ల ఏయూఎం 3.9 రెట్లు పెరిగింది. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళా ఇన్వెస్టర్ల ఏయూఎం 4.1 రెట్లు వృద్ధి చెందింది. అధ్యయన నివేదిక ప్రకారం చూస్తే ఇప్పుడు దాదాపు 72 శాతం మంది మహిళా ఇన్వెస్టర్లు సొంతంగా పెట్టుబడి నిర్ణయాలను తీసుకుంటున్నారు. ఆర్థిక స్వతంత్రత, వృద్ధిని సాధించేందుకు, మహిళా ఇన్వెస్టర్లు క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. దీర్ఘకాలిక పెట్టుబడులకు కట్టుబడి ఉంటున్నారు. ప్రజలు, ముఖ్యంగా మహిళలు, తమ ఆర్థిక ప్రణాళికలో భాగంగా మ్యుచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్న నేపథ్యంలో మ్యుచువల్ ఫండ్ పరిశ్రమ గణనీయంగా మార్పులకు లోనవుతోంది. యాక్సిస్ ఎంఎఫ్ ఇన్వెస్టర్ల పెట్టుబడుల ధోరణులపై మేము నిర్వహించిన అధ్యయనంలో యాక్సిస్ మ్యుచువల్ ఫండ్ కస్టమర్లలో 30 శాతం మంది మహిళలు ఉన్నారు. మొత్తం ఏయూఎంలో వారి వాటా దాదాపు 35 శాతంగా ఉంది.

పుంజుకున్న రాయలసీమ కింగ్స్, గోదావరి టైటాన్స్‌పై అద్భుత విజయం

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఆంధ్ర ప్రీమియర్ లీగ్(ఏపీఎల్)లో రాయలసీమ కింగ్స్ అద్భుత విజయంతో పుంజుకుంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో రాయలసీమ కింగ్స్ 7 వికెట్ల తేడాతో గోదావరి టైటాన్స్‌పై ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 175 పరుగులు చేసింది. టైటాన్స్ తరఫున ఓపెనర్లు పవర్‌ప్లే ముగిసే సరికి వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేశారు. వంశీకృష్ణ 35 బంతుల్లో 57 పరుగులతో ఆకట్టుకున్నాడు. కింగ్స్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ అర్ధసెంచరీ చేసిన వంశీ రనౌట్‌తో నిష్క్రమించాడు. ఆ తర్వాత ప్రసాద్(16 బంతుల్లో 21), శశికాంత్(19 బంతుల్లో 36) రాణించడంతో టైటాన్స్ పోరాడే స్కోరు అందుకుంది. గిరినాథ్‌రెడ్డి, సత్యరాజు రెండేసి వికెట్లు ఖాతాలో వేసుకున్నారు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన రాయలసీమ కింగ్స్ తొలి ఓవర్‌లోనే ఓపెనర్ హనీశ్‌రెడ్డి వికెట్ కోల్పోయింది. ప్రశాంత్‌కుమార్, రోషన్‌కుమార్(17 బంతుల్లో 39) ఇద్దరు కలిసి ఇన్నింగ్స్‌ను గాడిలో పడేశారు. వీరిద్దరు రెండో వికెట్‌కు 91 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత గుట్టా రోహిత్(47 బంతుల్లో 70), రోషన్‌కుమార్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 71 పరుగుల పార్ట్‌నర్‌షిప్‌తో జట్టును గెలుపుతీరాలకు చేర్చాడు. కింగ్స్‌తో పోరులో టైటాన్స్ బౌలర్లు పూర్తిగా తేలిపోయారు. కింగ్స్ బ్యాటర్లు పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తూ మైదానం నలువైపులా బౌండరీలతో విజృంభించారు. టైటాన్స్ బౌలర్లు కేవలం మూడు వికెట్లు పడగొట్టి నిరాశపరిచారు. ఈనెల 7న ఉత్తరాంధ్ర లయన్స్‌తో రాయలసీమ కింగ్స్ తమ తదుపరి మ్యాచ్‌లో తలపడనుంది.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరింద్రప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలోని శాఖాధికారులు సమన్వయంతో పని చేయాలని, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరి ంద్రప్రసాద్ సూచించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకుంటూ జిల్లాను ప్రగతి పథంలో నడిపించాలని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా శాఖాపరంగా పథకాల అమలు, వాస్తవ పరిస్థితులు, పెండింగ్ అంశాలను తమ దృష్టికి తీసుకురావాలన్నారు. శాఖలవారీగా నిర్వహిస్తున్న కార్యక్రమాలు, ప్రతిపాదనల నివేదికను మూడు రోజుల్లోగా సమర్పించాలని ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం సాయంత్రం జిల్లా అధికారులతో పరిచయ కార్యక్రమం జరిగింది. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్ భాగస్వామయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. దినపత్రికల్లో ప్రచురితమయ్యే ప్రతికూల వార్తలపై అధికారులు తక్షణమే స్పందించి అదే రోజు ప్రతి స్పందన (రీజాయిండర్) ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎం. పోలినాయుడు, డీఆర్డీఏ పీడీ శోభారాణి, డ్వామా పీడీ సందీప్, డీఈవో ఎల్. చంద్రకళ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా అల్లూరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని పురస్కరించుకుని ఈ రోజు నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో అల్లూరి చిత్ర పటానికి నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి పుష్పమాల వేసి అంజలి ఘటించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు (1897 జూలై 4 - 1924 మే 7) ఒక మహోజ్వల శక్తి అనీ అల్లూరి సీతా రామరాజు ప్రజల తరుపున నిల బడి వారిని చైతన్య పరిచి స్వాతంత్ర పోరాటం వైపు నడిపించి భారత దేశం స్వాతంత్ర సిద్దికి కృషి చేసిన వారిలో ఒకరని ఉద్ఘా టించారు. ఆయన జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర చరిత్రలో ఒక ప్రత్యేక అధ్యాయమని కొనియాడారు. అల్లూరి సీతారామరాజు ధైర్యసాహసాలు, ప్రాణత్యాగం ఎందరో భారతీయులను ఉత్తేజపరచి వారిలో జాతీ యతా భావాన్నీ దేశభక్తినీ పురి గొల్పాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో సిపీతో పాటుగా జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ కే.ఫక్కీరప్ప, నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వు అధికారులు, సిబ్బంది పాల్గొని మన్యం వీరుడు, విప్లవ పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజుకి నివాళులు అర్పించారు.

మన్యం హక్కుల కోసం పోరాడి, బ్రిటిష్ వారిని గడగడలాడిరచిన అల్లూరి సీతారామరాజు సేవలు మరువలేనివని మేయర్ గొలాని హరి వెంకటకుమారి గుర్తు చేశారు. అల్లూరి దివికేగి 100ఏళ్లు దాటుతున్నా ఈ దేశానికి ఆయన అందించిన సేవలు

ఎనలేనివన్నారు. అల్లూరి 127వ జయంతి సందర్భంగా బీచ్ రోడ్డులో ఉన్న ఆయన విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

అల్లూరికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఘన నివాళులర్పించారు. గురువారం అల్లూరి 127వ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ మీటింగ్ హాలులోని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఆయన బాటలో ప్రతి ఒక్కరూ నడిచి అల్లూరి స్ఫూర్తిని కాపాడాలని సూచించారు. అనంతరం తెదేపా రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్లతో కలిసి బీచ్ రోడ్డులోని ది పార్కు సమీపంలో ఉన్న అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్లో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఏవో దేవ్ ప్రసాద్, ఇతర విభాగాల సూపరింటెండెంట్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తగరపువలస: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127 జయంతి సందర్భంగా పాండ్రంకిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

అల్లూరి విగ్రహానికి భీమిలి జనసేన అభ్యర్థి డా సందీప్ పంచకర్ల పూలమాల వేసి నివాళులర్పించారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన తెలుగు వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. అటువంటి మహానుభావుడు మన భీమిలి నియోజకవర్గంలో పాండ్రంకి గ్రామంలో జన్మించడం మన అదృష్టం గా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి బూత్ ఇన్‌చర్జ్ శాకరి శ్రీను బాబు, విశాఖ జిల్లా ప్రోగ్రామ్ కమిటీ మెంబర్ వి బి నాయుడు, పద్మనాభం జనసేన మండల అధ్యక్షులు కురిమిన రామస్వామి నాయుడు, మండల వైస్ ప్రెసిడెంట్ పిన్నింటి సారథి, ,సంతోష్ ,రమణ, రమేష్ ,శివ, అనురాధ, ఆనంద్, శివ కృష్ణ,బాలు,శ్రీకాంత్ , అప్పారావు, అనిల్ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ట్వింకిల్ విద్యానికేతన్ నందు జరిగాయి. అల్లూరి విల్లుకి తెల్లోడి విల విల.... గిరిజన సింహం అల్లూరి సీతారామరాజు పేరుకి తగ్గట్టుగానే అయన ఒక రామ రాజు, అప్పటిగిరిజనులను చైతన్యవంతుల్ని చేసిన గొప్ప వీరుడు మన అల్లూరి అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఉక్కునగరం ఆయన విగ్రహానికి ముఖ్యఅతిథి వివిఎస్ భాస్కరరావు గజమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ భారత స్వతంత్రసంగ్రామ చరిత్రలో తూర్పు ఏజెన్సీలో ఎగిసిన మహా జ్వాల అధ్యాయం అల్లూరి సీతారామరాజు ఉద్యమం పేద ప్రజల సంక్షేమం కొరకు మన్యం ప్రజల స్థితిగతులు మార్చుటకు సాయిద పోరాటం చేసి 27 సంవత్సరాల వయసులో ప్రాణాలర్పించిన మహావీరుడు అల్లూరి అని అన్నారు. ఆయన ఆశయలు సాధన కొరకు భావితరాల యూత్ పనిచేయాలని కోరారు. స్టీల్ ప్లాంట్ క్షత్రియ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి కెవి సుబ్బరాజు మాట్లాడుతూ స్థానిక క్షత్రియులు కార్మిక నాయకులు సహకారంతో అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేరుపై కార్యక్రమంలో చేయడం జరుగుతుందని అన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా అల్లూరి సీతారామరాజు సేవాసమితి ప్రతినిధి బుద్ధరాజు వేణు వర్మ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విశాఖ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎం కృష్ణంరాజు, విశాఖ

జిల్లా టీఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ, విశాఖ ఉక్కు అఖిలపక్ష కార్మిక నాయకులు రాజబాబు రామస్వామి, కె వి ఎస్ రాజు, అసోసియేషన్ ప్రతినిధులు సతీష్ వర్మ, సాయిరామరాజు, శ్రీనివాసరాజు, పుసపాటి అల్లూరి సీతారామరాజు, విజెకే రాజు అభిమానులు పాల్గొన్నారు.

జీవీఎంసీ 87వ వార్డు రాజులపాలెం క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో మన్యం ముద్దు బిడ్డ, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకుల పాల్గొని, స్థానిక అల్లూరి పార్కులో ఉన్న అల్లూరి సీతారామాజరాజు విగ్రహానికి పూల మాల వేసి ఘన

నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే మన్యం ప్రజలకు అండగా నిల్చి, సాయుధ పోరాటంతో బ్రిటీషర్లను గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు చేసిన పోరాటం, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిచిపోతుందని అన్నారు. అడవి తల్లి బిడ్డలకు విద్యా, వైద్యం, మద్యపాననిషేదం లో అండగా నిలిచి, గిరిజనుల ఆత్మగౌరవానికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వీరుడు అల్లూరి సీతారామరాజు అని అన్నారు. అల్లూరి చూపిన బాటలో అందరూ నడవాలని, జీవితంలో సమస్యలను, ధైర్య సాహసాలతో ఎదుర్కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్ ఎస్ పాపారావు, ప్రగడ శంకర్రావు, సబ్బవరపు ఈశ్వరరావు,దాసరి అప్పుడు, మల్ల రాము, కే కోటి, క్షత్రియ సంఘం సభ్యులు బెల్లంకొండ తిలక్ రాజు, బెల్లంకొండ అప్పలరాజు, సుబ్బరాజు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్: మహోన్నత వ్యక్తి, ధీరుడు అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారి దోపిడీ, అణచివేతలను చూసి తట్టుకోలేకపోయారని, అందుకే వారిపై పోరాటం చేసారని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లి పల్లి సుభద్ర అన్నారు.అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చిన్నతనంలోనే తల్లిని కోల్పోయినా చిన్నప్పటి నుంచే ధైర్యవంతుడిగా, న్యాయపరుడిగా పేరుగాంచారన్నారు. బ్రిటిష్ వారి దోపిడీ, అణచివేతలను చూసి తట్టుకోలేకపోయారని,1922లో బ్రిటిష్ వారు అమలు చేసిన ఈ పోరాటాన్ని చరిత్రలో మన్యం విప్లవం అని పిలుస్తారు అని కొనియడారు. మన్యం బిడ్డగా తనకెంతో గర్వంగా వుందని తెలియజేసారు. ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం.పోలినాయుడు మాట్లాడుతూ సీతారామరాజుకు స్వాతంత్ర్యం పట్ల అమితమైన ప్రేమ ఉండేదన్నారు. బ్రిటిష్ వారి నుండి దేశాన్ని విముక్తి చేయడమే ఆయన జీవిత లక్ష్యం చేసుకొని సీతారామరాజు కుల, మత, వర్ణ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. అందరికీ సమాన హక్కులు ఉండాలని ఆయన కోరుకున్నారన్నారు. డిప్యూటీ సిఈఓడి .సత్యన్నారాయణ మాట్లాడుతూ గిరిజన ప్రజల హక్కుల కోసం సీతారామరాజు ఎంతో కృషి చేశారన్నారు. వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడానికి కృషి చేసారన్నారు. రెండేళ్ల పాటు బ్రిటిష్ వారితో పోరాడిన సీతారామరాజు, 1924 మే 7న కొయ్యూరు గ్రామంలో అమరత్వం చెందారని తెలిపారు. పి.వి.ఎస్. శర్మ విశ్రాంత పరిపానాధికారి, జిల్లా ప్రజా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.